


# ఆ ఒక్క తప్పు...!

రంగుడు శివరామకృష్ణ

**కొన్ని క్షణాల క్రితం కళ్ళు తెరిచిన పసిగుడ్ల కేరింతలకూ, రోగగ్రస్తుల రేపటి స్వప్నాల కలవరింతలకూ, శవాల ముందు కూర్చొని ఏడ్చే వాళ్ళ రోదనలకూ అతీతంగా-మానవజీవితంలో దాదాపు ప్రతి మజిలీతోనూ తనకు సంబంధం వుందనే సత్యాన్ని జీర్ణించుకొని సమాధిగా మారిన మౌనంలా-గంభీరంగా వుంది ఆసుపత్రి- ఆది మధ్యాంతాలకూ కేంద్ర బిందువులా నిశ్చలంగా వుంది.**

ఆసుపత్రి బయట టాక్సీ ఆపి దిగాడు సూర్యం. అతని మనసంతా ఆలోచనలు ఆనకట్ట తెగి ఉరుకుతున్నాయి- అవన్నీ తల్లిని గురించి- అతనికి ప్రపంచంలో ఎవరైనా ఆత్మీయులు ఉంటే అది కేవలం తల్లే- తన భార్య, తమ్ముడు ఆ తర్వాతే. తనని, తమ్ముడినీ ఆమెకు భారంగా మిగిల్చి తన తండ్రి మరణిస్తే కష్టాలను ఊపిరిగా మలచుకొని, తమకు సుఖాల ఆయుష్షు పోసింది. ఆమె పడ్డ శ్రమ రోగాల రూపంలో వెంటాడుతోంది.

ఎన్ని కలలు కన్నది ఆమె తన కోసం! చివరకు టాక్సీ డ్రైవర్‌గా మిగిలాడు. అదీ మామూలు టాక్సీ కాదు. ఆసుపత్రిలో మరణించిన వాళ్ళను మోసే టాక్సీ! మొదట్లో ఆ వృత్తిలో దిగేందుకు అతను మానసికంగా సంసిద్ధుడవలేదు. "చేసే పని ఏదైనా చిత్తశుద్ధితో చెయ్యాలి! ఇంకొకరికి అన్యాయం చెయ్యని ఏ పనైనా మంచిదనే!" అన్న తల్లి మాట అతని కళ్ళు తెరిపించింది. డిగ్రీలు తీర్చలేని ఆకలి తీర్చుకునేందుకు ఈ వృత్తి తోడ్పడుతోంది.

వాచీ చూసుకున్నాడు సూర్యం. ఉదయం ఎనిమిది గంటలు.

ఎన్ని మందులు వాడినా తగ్గని తన తల్లి జబ్బును తగ్గించే చివరి ప్రయత్నంగా రెండు రోజుల క్రితం నగరంలో పేరుమోసిన ఒక డిస్పెన్సరీలో పరీక్ష చేయించాడు సూర్యం. మరో గంట తర్వాత తెలుస్తుంది మెడికల్ రిపోర్ట్.

"ఏంటి గు రూ! ఇవాళ లేటయ్యావు! ఆలస్యంగా లేచావా!" మరో టాక్సీ డ్రైవర్.

"అవును!" అబద్ధాన్ని నిర్లిప్తంగా చెప్పాడు సూర్యం. నిద్ర..అది కొన్ని రాత్రులుగా కరువైంది. తనకు జలుబు చేస్తే ఎంతో హడావుడి చేసి, జ్వరం వస్తే దేవుళ్ళకు మొక్కుకొనే తల్లి, ప్రతి రోజూ అనారోగ్యపు ఆకలికి ఆహారమై క్షీణించి పోతూండడం అతన్ని బాహ్యప్రపంచం నుండే క్రమేపీ పూర్తి ఆలోచనాగ్రస్తుడ్ని చేస్తోంది.

ఏవో కేకలు వినిపించి తల తిప్పి చూశాడు సూర్యం. రేటు గురించి ఒక వ్యక్తితో తోటి టాక్సీ డ్రైవర్ తగవు పడుతున్నాడు. రోగ

విరోధక శక్తి చావుతో చివరి అణువు నిర్వీర్యమై మిగిలే వరకూ పోరాటం- ఆ పేందుకు ప్రయత్నించిన వాళ్ళు అలిసి పోయాక తన వంతు వస్తుంది. తనలాంటి వాళ్ళు మరి కొందరు వంతుల వారీగా శవాలను పంచుకొనేవాళ్ళు.

అతనెప్పుడూ డబ్బు విషయంలో ఎవరిని వత్తిడి చేయలేదు. ఒక రకంగా అది అతని సిద్ధాంతం. దుఃఖంలో వున్న వ్యక్తులను మరింత బాధించడం అతనికి నమస్కరించదు. ఆ విషయంలో ఒకటి రెండుసార్లు తోటివాళ్ళతో ఘర్షణ కూడా పడ్డాడు. ఫలితం ఏమిటన్నది వేరే విషయం.

ఆలోచనల్లోంచి బయటపడి లేచాడు మార్యం. టాక్సీ స్టార్ట్ చేసి బయలుదేరాడు. తన తల్లిని పరీక్ష చేసిన డాక్టర్ దగ్గరకి.

"లాభం లేదు! చాలా ముదిరిపోయింది!" అన్నాడు డాక్టర్ పరీక్షించిన ఎక్స్‌రేని టేబులు మీద వుంచుతూ.

"ఆపరేషన్ చెయ్యాలి"

"రేపటి తర్వాత వెంరోజులు ఊర్లో వుండను! అందువల్ల రేపు ఉదయం ఆపరేషన్ చేసేస్తాను! సాయంత్రం పేషెంట్‌ను ఆసుపత్రిలో చేర్చి, ఆపరేషన్‌కి డబ్బు కట్టేయండి" అన్నాడు మళ్ళీ.

"ఆపరేషన్‌కు ఎంత ఖర్చవుతుంది?" అడిగాడు మార్యం.

డాక్టర్ చెప్పాడు ఎంతవుతుందో. "పూర్తి డబ్బు ఒకేసారి కట్టేయాలి!"

మార్యం దాచుకున్న డబ్బు కొంత వుంది. దానితో ఆపరేషన్ చేయించొచ్చు అనుకున్నాడు. అయితే డాక్టర్ చెప్పిన మొత్తం చాలా ఎక్కువ.

ఆపరేషన్ నెల తర్వాత చేస్తే...

"మీ ఇష్టం! కాని ఈ లోగా ఆమె బతికే అవకాశం చాలా తక్కువ!

అప్రయత్నంగా మార్యం వళ్ళు జలదరించింది. రోజూ ఎన్నో చావుల్ని చూస్తున్నాడు- అతని వృత్తే అది- శవాలను మోసే టాక్సీ నడపడం- తన తల్లి కూడా అదే టాక్సీలో చివరి మజిలీ చేరుకునే నిర్జీవ బాటసారి అవుతుందా? అలా జరక్కూడదు అనుకున్నాడు మార్యం.

"సాయంత్రానికి డబ్బు కట్టేసి జాయిన్

మనిషి పట్ల మరో మనిషి అమానుషంగా వ్యవహరిస్తే, ఆ ఫలితం ఎప్పుడో ఒకప్పుడు, తనకే అనుభవంలోకి రాకుండా వుండదు. చాలా సందర్భాల్లో అలా ఏమీ జరగ లేదనుకున్నా కొన్ని సందర్భాల్లో ఇలా జరిగిన సంఘటనలుంటాయి. దీని ప్రతిబింబ ధర్మంగా అది వెంటనే అనుభవమౌతుంది. మనిషి మరిచిపోయేదేమిటంటే, తన అనుభవం లాంటిదే అవతలి మనిషికీ వుంటుందన్నది! మనిషి మరచినా చేసిన తప్పు మాత్రం అనుభవిస్తే మరవడు.

చేస్తాను సార్!" అన్నాడు మార్యం. ఏదో నిశ్చయించుకున్నట్టు సగానికి పైగా డబ్బు తను సమకూర్చుకోగలడు. మిగిలింది ఎలాగైనా సంపాదిస్తాను అనుకున్నాడు మార్యం. బాధలోంచి వచ్చిన స్ఫూర్తితో.

బయటికి వచ్చి టాక్సీని ఇంటి వైపు పోనిచ్చాడు.

మధ్యాహ్నం రెండుగంటలైంది.

"ఈ వేళప్పుడు వచ్చావేం!" అడిగాడు భూపతిరావు విసుగ్గా.

మార్యం మాట్లాడలేదు. ఉదయం ఆసుపత్రి నుండి ఇంటికి వెళ్ళి ఆపరేషన్ విషయం చెప్పి సాయంత్రం సిద్ధంగా వుండమని తల్లికీ, తమ్ముడికీ, తన భార్యకూ చెప్పి బయటపడ్డాడు. అప్పట్నుండీ తిరుగుతూనే వున్నాడు. అప్పు కోసం ఎంత తిరిగినా పూర్తి మొత్తం దొరకలేదు. ఇంకొక వెయ్యి రూపాయిలు కావాలి- భూపతిరావు మీద చివరి ఆశ పెట్టుకొని వచ్చాడు. అతను మార్యం నడిపే టాక్సీ ఓనరు. ప్రసన్నంగానే వున్నట్టు కనిపించాడు.

"ఏం కావాలి?" అడిగాడు.

చెప్పాడు మార్యం కథంతా.

"ఈ మధ్య టాక్సీ అద్దె కూడా సరిగ్గా ఇవ్వడంలేదు! మళ్ళీ అప్పేంటి?" అన్నాడు భూపతిరావు.

"బేరాలు సరిగ్గా రావడం లేదు."

"ఇదేమైనా కూరగాయల వ్యాపారమా? ఊరగాయల వ్యాపారమా? చావులకేం భాగ్యం? అయినా ఆసుపత్రులకు తిరుగుతూంటే ఇక నువ్వేం టాక్సీ నడుపుతావు? మానేయరాదూ? మరొకడిని చూసుకుంటాను!" అన్నాడు నిర్దాక్షిణ్యంగా.

మార్యం ఏదో చెప్పబోతూండగా "సరే! ఈ ఐదు వందలూ తీసుకెళ్ళు!" అన్నాడు.

"మరో అయిదు వందలు..."

"లేవు! ఒక పని చెయ్యి! ఈ రోజు అద్దె ఇవ్వనక్కర్లేదు! పూర్తి బాడుగ తీసేసుకో! బాకీగా ఇద్దువుగాని" అన్నాడు భూపతిరావు, ఇక మాట్లాడాల్సిందేం లేనట్టు లోపలికి నడుస్తూ.

టాక్సీ దగ్గర కొచ్చాడు మార్యం. నల్లరంగు మృత్యువుకు చిహ్నంలా వుంది. ఎన్నో మృతదేహాలను మోసిన అనుభవంతో గంభీరంగా వుంది.

ఆసుపత్రికి చేరుకున్నాడు మార్యం. అయిదు వందలు. మరో అయిదువందలు. ఇంకొన్ని గంటల్లో తన తల్లి జీవితంలో చావు బ్రతుకుల ఆడే చదరంగంలో బ్రతుకు గళ్ళ మీది పావుల్ని గెలిపించేది కేవలం అయిదొందలు. ప్రతి పరిచయస్తుడ్నీ ప్రాథేయపడితే చివరికి ఈ స్థితిలో మిగిలాడు. రకరకాల ఆలోచనలు. ఒంటరిగా మనిషి దొరికితే చాలు. పీక్కు తినే రాబందుల్లా ముట్టుముడుతున్నాయి. అవసరం, నిస్సహాయత, ఆందోళన, ఈ కోణాల మధ్య అతను బంతిలా తిరుగుతున్నాడు.

"ఏమండీ!" అనే పిలుపు వినబడి, అప్రయత్నంగా టాక్సీలో కూర్చున్న మార్యం కళ్ళు తెరిచాడు. ఎదురుగా ఒక కుర్రాడు.

"టాక్సీ కావాలి!" అన్నాడు.

"ఎక్కడికి?" అడిగాడు మార్యం. చెప్పాడా కుర్రాడు. ఊర్లో ఒక ప్రముఖ ప్రదేశానికి తీసుకెళ్ళి, అరగంట తర్వాత అక్కడ్నుంచి శ్మశానానికి తీసుకెళ్ళాలి.

"వస్తాను!" అన్నాడు మార్యం- "ఎంతిస్తారు?"

ఆలోచనలో పడ్డట్టు ఆగిపోయాడు కుర్రాడు. పాతికేళ్ళ వయసుంటుంది. ఖరీదైన బట్టలు

బూర్జువా సమాజంలో వాస్తవికతకూ కళకూ మధ్య అఘాతం వుంటుంది.

— ఇల్యా ఎహ్రెన్ బర్గ్

సేకరణ: తవుటు నాగభూషణం

చొక్కా లోంచి తొంగి చూస్తున్న సన్నని బంగారు గొలుసుపై వాటితో ఏమాత్రం ఇమడనంటున్న దైన్యం, మనసులోని బాధను ప్రతి ఫలిస్తున్న ముఖం. మెల్లగా పెదవులు కదిపి చెప్పాడు సూర్యంతో, తను ఎంత ఇవ్వాలనుకుంటున్నదీ.

"అయిదు వందలు" అన్నాడు సూర్యం.

అతను వృత్తిలో ఏనాడూ, ఎవరినీ వత్తిడి చేయలేదు. వాళ్ళు ఎంతిస్తే అంతే పుచ్చుకున్నాడు. నిస్సహాయతలోని బాధ అతనికి అనుభవ పూర్వకంగా తెలుసు. అందుకే కుర్రాడిని డిమాండ్ చేసేటప్పుడు, ఆ మాట అనేందుకు సర్వశక్తులూ కూడ గట్టుకోవలసి వచ్చింది. కానీ తప్పదు, అవసరం. తన అవసరం కోసం ఇంకొకరి అవసరాన్ని సొమ్ము చేసుకోవాలి. లేకపోతే తన తల్లి బ్రతకదు.

"అన్యాయం! ఆత్మవంచన!' అని ఘోషించింది మనసు- అయితే దాన్ని లక్ష్య పెట్టేందుకు అతను సిద్ధంగా లేడు.

"అయిదు వందలా?" అన్నాడు కుర్రాడు ఆశ్చర్యంగా.

"అవును!" అన్నాడు సూర్యం స్థిరంగా- కొంత సేపు ఇద్దరి మధ్యా వాదన జరిగింది.

అవకాశం ఎప్పుడూ అవసరంతో ఆడుకుంటుంది. ఆ క్షణంలో, ఆ ప్రదేశంలో మరో టాక్సీ లేదు. ఆసుపత్రిలో ఇంకొంత సేపు శవాన్ని వుంచే అవకాశమూ లేదు. ఆ కుర్రాడికి మరో మార్గం లేదు. అందుకే సూర్యం గెలిచాడు.

టాక్సీపై భాగం పూలపాన్పులా అలంకరించబడి వుంది. దాని మీద తన వారనుకున్న మనుషులు తనని ఎలా సాగనంపుతున్నదీ తెలుసుకోలేని దేహం మట్టి కావడానికి సిద్ధంగా వుంది. చాలా మంది జనం టాక్సీని వెంబడిస్తున్నారు. ముందు డప్పుల మోత- ఆనంద, విషాదాలకు దూరంగా విచిత్ర మనస్థితిలో వున్నట్టు కొంత మంది గంతులు వేస్తున్నారు.

టాక్సీ నడుపుతున్న సూర్యం ఆలోచనలు మరో రకంగా వున్నాయి.

"ఇంటి నుండి తన తల్లి, తమ్ముడు, భార్య బయలుదేరేందుకు సిద్ధంగా వుంటారు. ఈ పని ముగిశాక డబ్బు తీసుకెళ్ళి ఆసుపత్రిలో కట్టేస్తే సరిపోతుంది" అనుకున్నాడు. సగం భారం తగ్గినట్టుంది అతనికి.

టాక్సీ మెల్లిగా కదుల్తోంది-

సూర్యం పక్కింటివాడు-

## అనుమానం

"ఏమిటండీ అలా తినేసేలా చూస్తున్నారు" ఫస్ట్ నైట్ భర్తతో అంది సుజాత.

"ఏమీ లేదు, మీ నాన్న చెప్పినట్లు ఆ మంగళ సూత్రం మూడు తులాలు వుంటుందా లేదా అని చూస్తున్నా" చెప్పాడు అప్పారావు.

- చదువుల బాబు, పెద్ద పసుపుల

రొప్పుతూ వచ్చి కిటికీ దగ్గర ఆగి అన్నాడు సూర్యంతో "నువ్వు త్వరగా రావాలి సూర్యం!"

అతని ఆదుర్దా గమనించి ఆత్రంగా అడిగాడు సూర్యం "ఏం జరిగింది?"

క్షణం సేపు తటపటాయించి చెప్పాడు సోము "మీ అమ్మ చచ్చిపోయింది!"

సూర్యం కాలు హఠాత్తుగా బ్రేకును అదిమింది. చేతులు స్టీరింగ్‌పై నుండి జారిపోయాయి. టాక్సీ చిన్న కుదుపుతో ఆగిపోయింది. తలుపు తీసుకొని బయటికి వచ్చాడు సూర్యం పాము కాటు తిన్న వాడిలా అతని ఒళ్ళంతా కంపిస్తోంది.

"నీ కోసం చాలా సేపటి నుండి వెతుకుతున్నాం! తొందరగా రా!" అన్నాడు సోము.

"ఎప్పుడు జరిగింది?"

"మధ్యాహ్నం! సీరియస్‌గా వుంటే డాక్టర్ని పిలిచా! ఆయన వచ్చే సరికే చచ్చిపోయింది! ఇంటి దగ్గర ఉంచడానికి వీల్లేదన్నాడు మీ ఓనరు! చేసేదేమీ లేక శ్మశానానికి తీసుకెళ్తాంటే దార్లో నీ టాక్సీ కనిపించింది-"

సూర్యం ఏదో మాట్లాడబోయాడు. అంతలో "ఎందుకు ఆపావు?" అక్కడకు వచ్చి అడిగాడు. టాక్సీ అద్దెకు అడిగిన కుర్రాడు.

"వాళ్ళమ్మ చచ్చిపోయింది!" అన్నాడు సోము.

"అయితే!" అన్నాడు చాలా మామూలుగా.

"నేను వెళ్ళాలి!"అన్నాడు సూర్యం ప్రాధేయ పడుతున్నట్టు.

"వీల్లేదు! ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకూ నువ్వు వెళ్ళడానికి కుదరదు!"

"ఏం!' అన్నాడు సోము. "కావాలంటే నేను నడుపుతాను, అతన్ని పంపించేయండి!"

కంటిపాప మీద వలయాకారంలో తిరుగుతున్న వెచ్చటి నీటి చుక్క ఇక ఆగలేనట్టు రెప్ప సరదాను తోసుకుంటూ జారి సూర్యం బుగ్గను తడిపేసింది. పూడుకు పోయిన కంఠంతో అన్నాడు "ప్లీజ్!"

"నో! నువ్వూ నేనూ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నువ్వు అడిగినంత డబ్బు ఇస్తున్నాను కదా! నేను చెప్పేంత వరకూ నువ్వు టాక్సీని వదిలి పోవడానికి వీల్లేదు!"

అవును! ఆ కుర్రాడి తప్పేముంది? ఒప్పందం ఒప్పందమే! అతని అసహాయతను క్యాష్ చేసుకోవాలనుకున్నప్పుడు ఆ కళ్ళల్లో కదిలిన ఆవేదనను అర్థం చేసుకున్నట్టయితే ఇప్పుడు తన తల్లి దగ్గరకు వెళ్ళే వాడు! ఆ అవకాశాన్ని అదే తల్లి కోసం, చాలా సంవత్సరాల వృత్తిలో ఎన్నడూ ప్రవర్తించనంత కఠినంగా ప్రవర్తించి పోగొట్టుకున్నాడు. ఇక చేసేదేమీ లేదు. చేసుకున్న దాన్ని మౌనంగా భరించడం తప్ప.

సోము వెళ్ళిపోయాడు నిస్సహాయంగా టాక్సీలో కూర్చొని స్టార్ట్ చేశాడు సూర్యం. మళ్ళీ యథాప్రకారం ఊరేగింపు బయలు దేరింది.

దూరంగా కదుల్తున్న మరో ఊరేగింపు కనబడింది సూర్యానికి. అది కూడా తన దిశలోనే వెళుతుంది. తనకు ప్రపంచంలో అత్యంత ప్రియమైన వ్యక్తి. తల్లి నిర్జీవంగా పాడె మీద కనుచూపు మేరలో వున్నా చేరుకోలేని నిర్భాగ్య స్థితిలో తను.

వాద్యాలు చెవుల్ని బ్రద్దలు చేసేంత ధ్వనితో మ్రోగుతున్నాయి. ముందూ, వెనకా జనం భారంగా కదుల్తున్నారు. వీపు మీద శవాన్ని, ఒళ్ళో అతన్ని మోస్తున్న టాక్సీ చావు పల్లకిలా వుంది. నిర్జీవ చైతన్యంతో ముందుకు వెళుతున్న టాక్సీ గమ్యాన్ని చేరింది.

ఒక పక్క పేర్చిన కట్టెల మీద అతని తల్లి శవం అంటించేందుకు సిద్ధంగా అతని తమ్ముడు. ఆ స్థానంలో తనుండి ఆ పని చేయాల్సింది! కానీ తమ్ముడు చేస్తున్నాడు. చీకట్లు ముసిరేలోగానే దహనం జరగాలి మరి.

ఒక్క రోజు! కేవలం ఈ ఒక్క రోజు వృత్తిలో ఇది వరకులా మామూలుగా ప్రవర్తించి వుంటే తల్లిని చివరిసారి చూసేందుకు నోచుకునేవాడు! లేక మొదటి నుండీ ఇలా కఠినంగా డబ్బు గుంజినా, తల్లిని రక్షించుకునే వాడేమో! కేవలం అవకాశం, అవసరం కలిసి చేసిన మాయాజాలం తనని చిత్రహింసకు గురి చేస్తోంది!

"నన్ను క్షమించమ్మా!" అనుకున్నాడు సూర్యం. 'ఇంతకంటే ఇంకేం చెయ్యలేను.''

రెండు చేతులూ జోడించాడు నీళ్ళు నిండిన కళ్ళు మూసుకుని. ●